# విరిగిన వెన్నెముక



## అరిగే రామారావు

భళ్ళున తెల్లవారింది.

ఏదో రైలుబండి పెద్దగా కూతబెట్టుతూ దడదడా శబ్దంచేసుకుంటూపోయింది.

రైలుకట్టదిగువున నేలమీద అడ్డదిడ్డంగా బడి నిద్దర్లుపోతున్న కూలీలతండా—చేలో కోసేసిన గడ్డికుప్పల్లాగా, పొలాల్లోకి తోలిన మట్టిపోగుల్లాగావున్నారు.

రైలుశబ్దానికి నరసప్పకు గబుక్కున మెలకువ వచ్చింది కంగారుగాలేచి గోతాంమూట కోసం చూచుకున్నాడు. అది పెట్టినచోటే భద్రంగావుంది. 'అమ్మయ్య!' అని తేలిగ్గా గాలిపీల్చాడు

ప్రక్కనపడుకున్న భార్య సూరమ్మ ఆదమరిచి ప్రశాంతంగా నిద్రపోతూంది

నరసప్ప బన్నీనుజేబులోంచి చుటతీసి వెలిగించాడు.

రోడ్డుప్రక్కనవున్న చింతచెట్టుమీదనుంచి చల్లగాలి తెరపలు తెరపలుగా వీస్తోంది తండాలో ఒక్కొక్కళ్ళు మెల్లమెల్లగా లేస్తున్నారు.........

అతని భార్య సూరమ్మకూడ లేచింది లేస్తూనే మొగుడిభుజంపట్టుకొని కుదుపుతూ, "నాకు భలేకలొచ్చిందయ్యా!" అంది సంబరంగా

"ఏందే ఆకల?" అన్నాడు

"మనూళ్ళో వర్షంపడిందట అబ్బ! ఏం వర్షం, ఏంవర్షం!—కుండిలతో దిమ్మరించినట్టే కురిసిందట! మనపొలంనిండా నీళ్ళే నయ్యా! సలమండ లదాక మన భూదేయి తల్లి నీళ్ళతో నిండిపోయిందయ్యా! ఆవర్షంలో తడుస్తా నీవూ నేనూ మన పొలంలో నాట్లు ఏత్తున్నామంటయ్యా!" అంది చిన్నపిల్లలాగా సంబరపడిపోతూ.

అలాఅంటున్నప్పుడు ఆశల వెలుగుతో సూరమ్మకళ్ళు ఇంతింతయ్యాయి. ఆనందంతో ఆమెగొంతు జీరబోయింది!

నరసప్ప పెళ్ళాంమొగంకేసి జాలిగాచూచి దీర్ఘంగా నిట్టూర్చాడు

"నీవొక పిచ్చిమాలోకానివే సూరమ్మా!" అన్నాడు.

"ఎందయ్యా అట్టాఅంటావు? నాకు ఎప్పుడన్నా కలొత్తే అది నిజం అవుతుందయ్యా!

ఒకరికి పెట్టినవాడేగాని ఒకరిదగ్గర చెయ్యిచాచి అడుక్కున్నవాడు కాదు! ఇవ్వాళ కానిరోజులొచ్చాయని బిచ్చగాడిలాగా మారలేడు. తనకు చేతనయిందల్లా వళ్ళువంచి పన్జేయటం అలాచేయటానికి పనిదొరికినరోజున చేస్తున్నాడు. లేనిరోజున లేదు! తనతో కొద్ది డబ్బే వుంది.

మనూళ్ళో వర్షాలుపడేవుంటాయి। పోరునైనా కనుక్కోకయ్యా! మళ్ళీ మనూరికెళ్ళిపోదాం —మనపొలం మనం పండించుకుందామయ్యా పోరునన్నా కనుక్కోవయ్యా సామీ!" అంది.

"ఎంటే సూరమ్మా కనుక్కొనేది? పీసిచ్చగాపోతే వర్షాలుపడాల్సినకాలంలో ఎండ కట్టింది। పైనఆకాశం, కిందభూదేవి మనల్ని దగాచేయలా? సరిపోగా మూడేళ్ళుమట్టి లేవి వర్షాలు ఇప్పుడు ఈమందేనవులో పడుతాయా? ఇప్పుడు మనం నాట్లేశావా? మళ్ళీ మనపొలం మనంపండింతావా? మనకా అదృష్టమేవుంటె ఈకరువొచ్చేదా? మనం మన దేశం. మనవూరూ వుకం. ఇల్లూ వాకిలీ పొలంపుట్రా వదులుకోని ఇట్టా ఈబతికొచ్చే వాళ్ళమా? ఇదిగో ఈకంపులో ఈ పేలక్లా ఇట్టా పడుకునేవాళ్ళమా?"

అతని మాటల్లో ఆవేశం. గుండెల్ని తొలిచే బాధ.

"మరైతే మనబతుకులు ఇక ఇంతే నంటావా?" నిరాశగా అంది

జవాబుగా నరసప్ప దీర్ఘంగా నిట్టూర్చాడు.

నరసప్ప అనంతపురంజిల్లాలో సిద్ధారామాపురం అనే గ్రామానికిచెందిన ఒక సన్నకారు రైతు. అతనికి మూడెకరాల భూమివుంది గత మూడేళ్ళుగా రాయలసీమ ప్రాంతంలో సరైనవర్షాలు లేకపోవడంతో కరువువచ్చి పడింది. ఒకప్పుడు 'రతనాల సీమ'గా కొనియాడబడ్డ రాయలసీమ ఈనాడు 'రాళ్ళ సీమ'గా 'కరువు సీమగా' మారిపోయింది।


నీళ్ళులేక, పొలాలు పండక తిండిగింజలు లేక నరసప్పలాంటి బక్క రైతులు చితికిపోయారు। రైతులు కూలీలుగా మారిపోయారు। చేయటానికి ఆ కూలీపనులుకూడ దొరక్క ఇల్లూ వాకిల్లూ వదిలేసి, 'బొచ్చాబోకి' నెత్తినేసుకొని, పొటలు చేతబట్టుకొని, 'కేకల్లా' అంటూ సంసారాలు సంసారాలు కోస్తాజిల్లాలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, వంగోలులాటి పట్నాలవయిపుకి తర్లివచ్చాయి

అలావచ్చిన సంసారాల్లో నరసప్పది ఒకటి అతనొక కూలీలతండలోచేరి పొగాకుకంపెనీల్లో పనేదైనా దొరుకుతుందేమోననే ఆశతో గుంటూరుకువచ్చాడు పూరుబయట రోడ్డు ప్రక్క చెట్లక్రింద రైలుకట్టప్రక్కన మురిక్కాలవలమధ్య మకాం పెటారు

గుంటూరుకు వాళ్ళు వచ్చి పదిరోజులుదాటుతున్నా ఎవరికీ సరైనపని ఎక్కడా దొరకలేదు. గుంటూరు పొగాకు కంపెనీ యజమానులు విదేశాల నుంచి అధునాతనమైన యంత్రాలను దిగుమతి చేసుకొని ఇప్పుడు పనిచేస్తోన్న పనివాళ్ళకే పుద్వాసన చెప్పాలని చూస్తున్నారు- ఇక ఈ క్రొత్తవాళ్ళకు పనులెవరిస్తారు! ఫ్యాక్టరీల దగ్గర, లారీల దగ్గర, మార్కెట్లూ బస్సుస్టాండ్లదగ్గరా ఎక్కడ చూచినా అంతకు ముందునుంచే పనిచేస్తోన్న ముఠాలున్నాయి ఆ ముఠావాళ్ళు వీళ్ళను పిచ్చికుక్కల్ని తరిమినట్లు తరిమేస్తున్నారు।

వీళ్ళల్లో కొందరు మట్టిపనులకూ, మోత పనులకూ పోతున్నారు. వీళ్ళ నిస్సహాయస్థితిని కనిపెట్టి కంట్రాక్టరు వీళ్ళను 'ఎక్స్ప్లాయిట్' చేయసాగారు పగలస్తమానము పనిచేయించుకొని అయిదు రూపాయిలు ఇవ్వవలసినచోట రెండు రూపాయిలే చేతిలో పెట్టుతున్నారు వీళ్ళు వచ్చిందేదాలని కిమ్మనకుండా వాళ్ళు యిచ్చిందే పుచ్చుకుంటున్నారు ఆ పనులు కూడా రోజూ దొరకవు. కొందరు గతిలేక చేయటానికి ఏ పనీలేక బిచ్చగాళ్ళుగామారి రోడ్లవెంబడ అడుక్కుతింటున్నారు మరి కొందరు రిక్షాలు తొక్కుతున్నారు నరసప్ప కూడా రిక్షా త్రొక్కుదామని చూశాడు అతను నాగలిపట్టి పొలం దున్నిన రైతు జన్మలో ఏనాడూ సైకిలు త్రొక్కిన పాపానపోలేదు ఈ సిటీ ఈ రద్దీ చూచి భయపడి రిక్షా జోలికి పోలేదు.

ఒకరికి పెట్టినవాడేగాని ఒకరిదగ్గర చెయ్యి చాచి అడుక్కున్నవాడు కాదు। ఇవ్వాళ కాని రోజులొచ్చాయని బిచ్చగాడిలాగా మారలేదు. తనకు చేతనయిందల్లా పళ్ళునంచి పస్తేయటం



అలా చేయటానికి పనిదొరకినరోజున చేస్తున్నాడు లేనిరోజునలేదు।

పూర్నుంచి తెచ్చుకున్న డబ్బులు ఇంకా కొద్దిగా మిగిలివున్నాయి కాబట్టి. ఆ చెట్ల క్రింద

ఇంత పూడ తీసుకొని తిని అక్కడే పడుకుంటున్నారు....

చింతచెట్టుమీద కూర్చున్న జెముడుకాకులు జంట ముక్కులు పొడుచుకుంటున్నాయి. ఆకాశంలో మబ్బులు పూసులాడుకుంటున్నాయి

నరసప్ప మెల్లగా పెళ్ళాం ప్రక్కకు జరిగి, చిన్నగా సకిలించి "సూరాం నీకు వచ్చినట్టే నాకూ ఒక కలవచ్చేందే." అన్నాడు

"ఏం కలయ్యా అదీ?" ఆశగా అంది

"కలలో మనూరూ మన యిల్లూ, మన గొడ్లపాకా కుడితిగాబూ కనిపించాయే. నేనంట గాబులో చిట్టేసి చెయ్యెట్టి కలుపుతూంటె మా అమ్మ మాలచ్చిం కడుపారా కుడితి త్రాగుతూ దంట! దాని మొగాన ఎర్రటి బొట్టూ, మెళ్ళో బంతిపూలదండా! మా అమ్మ గోమాత ఎట్టుందనుకున్నావ్? దాన్ని కంటితో సూత్తుంటేనే సాలే మన కడుపులు నిండిపోతాయే. మన యింట సిరులు వెల్లుతాయె!

"సరే అప్పుడేమయిందనుకున్నావ్? నీవు పొలంనుంచి పచ్చగడ్డి మోపెత్తుకొచ్చి దాని ముందేశావంట."

"మన సైడు వర్సాలే లేవుగందా మరి పచ్చగడ్డిమోపు నేనేడ్నుంచి ఎత్తుకొత్తానయ్యా?" అమాయకంగా అంది సూరమ్మ.

"కలలోనే పిచ్చిమొద్దా."

"సదేలే నీకిది రోజూ వచ్చే కలేగా, నేను వినేదేగా?" చప్పరిస్తూ అంది.

"నీయమ్మ నీకావున్న గునం ఇదేనే, సరిగా ఇనవ్ పెట్టవ్ ఇదెప్పటి కలలాంటిదంటే?" చిరుకోపంతో అన్నాడు.

"మరేంటయ్యా! నిన్నేవో సరిపెత్తమోసన్నావ్. ఇవ్వాళేమో పచ్చగడ్డిమోపంటున్నావు సరి గంతేగందా లేదా! కాపోయినా నీపిచ్చిగాబోతే ఇంకేడ మాలచ్చిమయ్యా!" అంది జాలిగా

ఆ మాటతో నరసప్పకు నవనాడులూ క్రుంగిపోయినట్టయ్యాయి— "అవునే మా అమ్మ మాలచ్చిం ఏడుందే." అని తనలో తాను గొణుక్కున్నాడు....

సూరమ్మ భర్తవంక జాలిగా చూసింది

నరసప్పకు ఒకప్పుడు బండీ గిత్తలూ వుండేవి తొలి సంవత్సరం వచ్చిన కరువుకు వాట్ని అమ్మేశాడు మలి సంవత్సరం కరువుకు గేదెపడ్డనూ, పెయ్యదూడనూ అమ్మేశాడు ఇంక ఒక ఆవు పెయ మిగిలింది అది అతని ఆరో ప్రాణం. దానికి 'మాలిచ్చిం' అని చనిపోయిన వాళ్ళమ్మ పేరు పెట్టుకొని కడుపునబుట్టిన బిడ్డలాగా సాకుతుండేవాడు దాన్నికూడ అమ్మేయమని ఎవరెన్నివిధాలుగా చెప్పినా వినకుండా కంటికిరెప్పలా చూచుకునేవాడు కావాలంటే తన ప్రాణమైన ఇస్తాననేవాడుగానీ దాన్ని మాత్రం అమ్మననేవాడు.

....ఎండ కరకరలాడుతోంది రోడ్డుమీద బస్సులూ లారీల ట్రాఫిక్ ఎక్కువయింది.

నరసప్ప గోతాంమూటను ప్రక్కకు జరిపి, చింతచెట్టు నీడలో కూర్చున్నాడు.

తండాలో మొగవాళ్ళు దాలామటుకు అటో కిళ్లూ, ఇటొకళ్లూ పోయారు. ఆడాళ్ళు ఎండు చితుకులేరుకొచ్చి పొయ్యిలు రాజేస్తోన్నారు

నరసప్ప కూర్చున్నచోటుకెదురుగా ఒక నీళ్ళకుంట వుంది అందులో నాల్గుగేదెలు పడి దొర్లుతున్నాయి నరసప్ప వాట్నే చూస్తోన్నాడు వాళ్ళూర్లో ఈపాటి నీటికుంట వున్నా తన 'మాలచ్చిం కడుపునిండా నీళ్ళు తాగేదిగదా. సల్లగా అట్టా పడుకునేదిగందా.' అని అనుకున్నాడు.

నరిసిగాడువచ్చి "ఏంటి నరసప్ప మావా! ఇంకా మొగం అదీ కడిగినట్టులేదే. లేయ్ అటా వూళ్లోకెళ్ళి ఇన్ని టీనీళ్ళు తాగొద్దాం!" అని లేపి తీసికెళ్ళాడు.

నరిసిగాడు తమ ప్రక్క వూరివాడే. వాడికీ ఎకరంన్నర కుంట వుంది

మొగం కడగడానికి రోడ్డుమీదవున్న పంపు దగ్గరకెళ్లారు

పంపుదగ్గర ఇద్దరమ్మలక్కలు సినిమా కబుర్లుపడి బిందెలు నిండిపోయిందికూడ చూచుకోవటంలేదు. నీళ్ళు వృధాగా కారిపోతున్నాయి. నరసప్ప అదిచూచి లబలబలాడిపోయాడు. గబగబావెళ్ళి పంపు కట్టేశాడు.

ఆ అమ్మలక్కలతో ఏంటమ్మా మీరు నీళ్ళు ఇటాగా వదిలేత్తున్నారు! మా సైడు ఈ నీళ్ళు దొరక్క జనం అల్లల్లాడిపోతూన్నారు!" అన్నాడు.

వాళ్ళకి అతని మాటలు చాదస్తంగా అనిపించి వాళ్ళల్లోవాళ్ళు నవ్వుకున్నారు

కాని నరసప్ప వూళ్ళపైపు త్రాగటానికి మంచినీళ్ళు దొరక్క జనం ఎంత కటకటలాడిపోతున్నారో వీళ్ళకు తెలియదు నరసప్ప మంచినీళ్లకోసం మూడు నాల్గు క్రోసులదూరం నడిచివెళ్ళి ఒక కుండ నీళ్ళు తీసికొచ్చేవాడు



కనబడుటలేదు

కంటి డాక్టరు కన్నారావు దగ్గర కెళ్ళాడు అన్నారావు

కళ్ళు కనబడటంలేదని పరీక్ష చెయ్యమన్నాడు.

అన్నారావు ఎదురుగానే డా కన్నారావు నర్సు సరసాలాడుకుంటున్నారు


"ఏమిటిది. నేనిక్కడున్నాననన్న విషయమే మరిచిపోతున్నారు!" ఆశ్చర్యంగా అన్నాడు అన్నారావు

"కనపడటంలేదని ఇప్పుడేగా అన్నారు...." అన్నాడు డా కన్నారావు కంగారుగా.

-డా ఎ సాయిబాబాగౌడ్ (హైదరాబాద్)

కట్నం కోసం

కె.సి. లలిత





## సహాయం

షిల్లయ్య బాంక్ సహాయంతో రిక్షా కొనుక్కున్నాడు.

రిక్షా వెనుకవైపున 'ఫలానా బాంక్ వారి ఆర్థిక సహాయంతో' అని వ్రాయించుకు రమ్మన్నారు.

అయితే అది ఈ విధంగా వుంది.

'ఫలానా బాంక్ వారి సహాయార్థము' అని

—ఎస్ రాధాకృష్ణమూర్తి (విజయవాడ)

"....వీళ్ళకు వీధివీధికి పంపులు! సిమెంటు రోడ్లూ, కరెంటు దీపాలూ, ఇస్కూళ్ళూ, రోగానికొక ఆసుపత్రిరీ, మార్కెట్లూ, యిళ్ళకొచ్చే పాలపేకెట్లూ, కూతంత దూరం నడవాలంటె సిటీబస్సులూ, రిక్షాలూ సినేమాహాళ్లూ, పార్కులూ, లైబ్రీలూ, పోష్టాపీసులూ ఇంకా ఈళ్ళ బొందా బోశీ—అన్ని సయిక్కెగాలూ ఈ బత్తీవాళ్ళకేనా! పల్లెల్లో సచ్చేవాళ్ళకేం అక్కర్లేదా? అన్నీ ఈళ్ళకేనా? ఈళ్ళే మడుసులూ—వాళ్ళు మడుసులు కాదు—గొడ్లు" ఆవేశంగా అన్నాడు నరసప్ప.

"వూర్కో మాఁవా! ఎవళ్ళన్నా వింటే అదో తంటా." అన్నాడు నరిసిగాడు.

....పాక హోటల్లో టీ త్రాగి మళ్ళీ ముకాంకు జేరుకున్నారు.

• • •

ఆరోజు మధ్యాహ్నపూట నరిసిగాడు వూళ్ళోంచి హడావుడిగా వచ్చాడు. చింతచెట్టు క్రింద గుడ్డపరచుకొని కునుకుతీస్తోన్న నరసప్పను అదే హడావుడితో "నరసప్ప మాఁవా! లేయ్-లేయ్!" అని లేపాడు.

ప్రక్క పల్లెలో ఏదో సిన్మా షూటింగు వుందని, అందులో కూలీలు కావాలని మనిషికి పది రూపాయిలిస్తారనీ చెప్పి నరసప్పను తీసికెళ్లాడు.

వీళ్ళను ఒక లారీలో ఏదో ఒక పల్లెటూరికి తీసికెళ్ళారు. ఆ వూర్నుంచి షూటింగు జరిగే చోటుకు మళ్ళీ కాలినడకన వెళ్ళారు.

దారిపొడుగుతా మిరపచేలూ, జొన్నచేలూ, మొక్కజొన్న పిమ్మాతోటలూ—ఎటుచూచినా కళకళలాడుతూంది. అక్కడక్కడ మోట బావులూ పంపుసెట్లూ కనిపించాయి.

నరసప్ప ఇవన్నీ నోరెళ్ళబెట్టుకుని చూస్తోన్నాడు. అతనికేదో వింతలోకంలోకి వచ్చినట్టుంది. కళకళలాడుతూన్న ఆ గ్రామలక్ష్మిని చూస్తోంటే అతనికి ఎండి బీటలువారి స్మశానపు దిబ్బల్లాగా వున్న వాళ్ళ వూళ్ళు గుర్తుకొచ్చాయి. ఊరంటె ఇలా వుండాలి! ఇలాంటి గ్రామసీమలువున్న ఈ కోస్తాజిల్లాలవాళ్ళు ఎలాగైన అదృష్టవంతులనుకున్నాడు. అందుకే వీళ్ళకింత 'గీర' అని మనస్సులోనే అసూయపడ్డాడు.

ఇంతలోకి సినిమా షూటింగు జరిగేస్థలానికి జేరుకున్నారు. అక్కడ అవుట్‌డోర్ షూటింగుకు కావల్సిన సరంజామా అంతా వుంది!

అదొక పెద్ద మైదానం. ఆ మైదానంలో మధ్యగా వరిగడ్డి మెట్లున్నాయి.

షూటింగ్ మొదలుపెట్టటానికి ప్రొడ్యూసర్‌వాళ్ళంట! అందుకోసం అందరూ కనిపెట్టుక్కూర్చున్నారు...

ఆ వరిగడ్డి మేట్లు చూడగానే నరసప్పకు ప్రాణం లేచివచ్చింది.

"నర్సిగా సూడ్రా! ఈ గడ్డి ఎట్టా తెల్లగా మల్లెపూరేకుల్లాగా వుందో." అంటూ ఆగడ్డిమేట్లు చుట్టూ ప్రదక్షిణాలుచేస్తూ, గడ్డిని చేత్తో పట్టుకొని తడుముతూ, ఒక అపురూపమైన వస్తువును చూస్తోన్నట్లు సంబరపడిపోయాడు.

"నర్సిగా! ఇందులో సగం—సగందాకా ఎందుకు ఈపాటిమోపులు నాలుమోపులు నాకాడవున్నా మా అమ్మ మాలచ్చిం నాకు దక్కేదిరా!' ముంచుకొస్తోన్న దుఃఖాన్ని ఆపుకుంటూ అన్నాడు.


నోరులేని జీవాలకోసం పశుగ్రాసం సమకూర్చటానికి 'వాళ్ళు పడ్డ బాధలూ, తిరిగిన తిరుగుళ్ళూ—నిజంగా అదొక పీడకల! ఆ ఆగచాట్లూ ఆపాట్లూ పగవారికికూడ వద్దు! వాట్ని మర్చిపోదామన్నా మరపుకురావు!

... అహోబిలం దగ్గర గవర్నమెంటోళ్ళు 'పశుకేంద్రం' పెట్టారన్న వార్తవిని అప్పుడుకూడ ఇలగే బొచ్చాబోశీవేసి గోతాంమూటలు కట్టుకొని నెత్తిన పెట్టుకొని, సంసారాలు వెంటబెట్టుకొని గొడ్లను తోలుకుంటూ, వాళ్ళూరునుంచి దాదాపు అరవైకిలోమీటర్ల దూరం నడుచుకుంటూ అహోబిలం చేరుకున్నారు.

నరసప్ప భార్యను వెంటబెట్టుకొని తన మాలచ్చింని తోలుకొచ్చాడు. ఈ కరువు తీరేవరకు ఇక్కడే ఏదో నందుకుతింటూ, మాలచ్చింని మేపుకుంటూ వుండవచ్చని ఆశపడ్డాడు.

అహోబిలం దగ్గర పశువులు త్రాగటానికి నీరు సమృద్ధిగానేవుంది. ఎటొచ్చీ పశుగ్రాసమే సమృద్ధిగాలేదు. కేంద్రంలో ఒక్కొక్క పశువుకూ రోజుకు అయిదు కిలోగ్రాముల వరిగడ్డి వుచితంగా ఇవ్వాలనీ—ఇస్తారనీ అన్నారు. కాని తీరా యిచ్చింది మూడేసి కిలోలు కూడ లేదు. కసురుకుంటూ విసురుకుంటూ ఇన్నేసి పరకల్ని విదిలించారు. అదేం అంటె అందరికీ (గడ్డితినే మనుషులకు కూడానేమో!) రావద్దా అన్నారు!

ఈయనే — VVSMURTY



పట్టుమని పదిరోజులుకూడ కాకుండానే, 'గడ్డి స్టాకు అయిపోయింది. కేంద్రం ఎత్తేస్తున్నాం — మీరిక వెళ్ళిపోండిహో,' అని అక్కడ్నుంచి తరిమేశారు

నరసప్ప బెంబేలుపడిపోయాడు మళ్ళీ ఇన్ని మైళ్ళు నడిచి మాలచ్చిని వెనక్కి తీసుకుపోవాల? తీసుకుపోయి అక్కడేంచెయ్యాలి; ఏం పెట్టాలి; ఏం పెట్టటానికి అక్కడేం వుంది; నెరియవిచ్చిన భూమీ ఎండిపోయిన కాలవలూ, నూతులూ తప్ప.

గొర్ల ఆసాములు ఏం చేయటానికీ దిక్కుతోచక, ఆ పశుకేంద్రానికి మళ్ళీ ఎక్కడ్నుంచైనా గడ్డిలారీలు వస్తాయేమోనని ఆశతో అక్కడే ఆ చెట్లక్రిందే పడిగాపులు కాస్తున్నారు—వాళ్ళల్లో తనొకడు.

ఆరోజంతా మాలచ్చింకి గడ్డిలేదు మోరెత్తి కాని తనవంక దీనంగా చూస్తోంది.... ఆచూపు తన గుండెల్ని తొలిచేస్తోంది.... ఆ చూపుకు తను తట్టుకోలేకపోతున్నాడు.... దాని మెడ వాటేసుకొని, "ఎందుకమ్మా మాలచ్చిం అట్టా సూత్తున్నావ్; అమ్మా మాలచ్చిం నన్నేం చేయమంటావే. నేను తసేతకాని ఎదవన్నతల్లి. కొడవలి కత్తితో నన్ను ముక్కలు ముక్కలు కింద కోసుకుంటా — తినుతల్లీ నీ ఆకలి సల్లార్చుకో అమ్మా. నేవింతకంటె ఇంకేం సేయలేను తల్లీ!" అని గుండెలు బాదుకొని ఏడుస్తూ క్రింద కూలబడ్డాడు....

అతనికి శోష వచ్చింది ఆపూటంతా భార్య ఎంత బ్రతిమాలిన. 'మా అమ్మను పస్తుపెట్టి నేను తింటానంటే.' అని ఏమీ నోట పెట్టుకోలేదు


నీరసంతో, దిగులుతో కూర్చున్నచోటే చెట్టు మొదలకి జారిగిలబడి నిద్రపోయాడు....

తనకు మెలకువ వచ్చేసరికి అక్కడంతా గందరగోళంగా వుంది .... జనం గుంపులు గుంపులుగా వున్నారు ఒకలారీలోకి పశువుల్ని ఎక్కిస్తోన్నారు అక్కడేం జరుగుతుందో తెలియటంలేదు తనకంతా అయోమయంగా వుంది.

ఇంతలో సూరమ్మ నోట్లు లెక్కపెట్టుకుంటూ ఆ గుంపులోంచి బయటికి వచ్చింది,

"మన మాలచ్చింని ఏభై రూపాయిలకమ్మేశానయ్యా. మన సరిసింపులు కూడ తమ గిత్తను అమ్మేశాడు అందరూ అమ్ముకుంటున్నారు ఎవరో బెంగులూరు సాయిబ్బులంట గొడ్లని లారీల్లో కొనేత్తున్నారు...." అంది.

పెళ్ళాం ఏం చెప్పుతుందో మొదట తనకు అర్థంకాలేదు "ఏంటే నీయమ్మా! మా అమ్మ మాలచ్చింని అమ్మటం ఏందే." బిత్తరపోతూ అన్నాడు



మీకూ?

పురుషోత్తానికి కంటిపరీక్ష చేస్తున్నాడు డా. ముకుందం

బోర్డు దగ్గర నుంచుని ఒకో అక్షరమే చూపిస్తున్నాడు

పురుషోత్తానికో సందేహం వచ్చింది


"డాక్టరుగారూ! మీకు కూడా సరిగా కనపడదా, బోర్డుదగ్గరగా నుంచున్నారు" అడిగాడు

—డా.ఎ సాయిబాబాగౌడ్ (హైద్రాబాద్)

తనకర్థం అయ్యేటట్లు చెప్పేలోపల లారీలు కదలటానికి సిద్ధంగా వున్నాయి లారీల్లోని పశువులు దీనంగా అంబాకారాలు చేస్తోన్నాయి.

"ఎంత పన్జేశావే లంజా:" అంటూ ఆ లారీలవయిపు పరుగెత్తాడు

అప్పటికే లారీలు కదిలాయి లారీలోంచి మాలచ్చిం తనను చూచి అరవసాగింది....



## కోరిక ?

నేరస్థుడ్ని ఉరి తీసేందుకు ఇంకా అయిదు నిమిషాలు టైమ్ వుంది

"నీ అంతిమ కోరిక ఏమిటో చెప్పు" అన్నారు జైలు అధికారులు

"కమలాఫలాలు తినాలనుంది సార్" చెప్పాడు నేరస్థుడు.

"ఇది కమలాఫలాల సీజన్ కాదుగా" అన్నారు జైలు అధికారులు.

"నాకు తొందర లేదండి" చెప్పాడు నేరస్థుడు

—జి. సరస్వతి (శ్రీకాకుళం)

"అమ్మా మాలచ్చిం! నేనొత్తన్నానమ్మా! నీ వెళ్ళొద్దమ్మరే! అంటూ లారీ వెనుక పరుగెత్తాడు....

ఎర్రటి దుమ్ము లేపుకుంటూ లారీ ముందుకు దూసుకుపోయింది

"మా అమ్మ ఎళ్లిపోతుందే సూరాం! అరేయ్ నరిసిగా, అది ఎవరనుకుంటున్నావురా మా అమ్మరా మో మాలచ్చిం ఎళ్లిపోతూందిరా!" అని కేకలు పెట్టుతూ ముందుకు పరుగెత్తబోతున్న తనను భార్య ఒక రెక్కా, నరిసిగాడు ఒక రెక్కా పట్టుకొని ఆపేశారు....

అలా తన మాలచ్చిం తనకు కాకుండా పోయింది!

తన తల్లిని అమ్ముకున్న ఆ డబ్బులు చేత బట్టుకొని ఈతండాలో జేరి గుంటూరుకు వచ్చారు....

జరిగింది తలచుకుంటూ బరువెక్కిన గుండెతో అక్కడే ఒకచోట కూలబడ్డాడు నరసప్ప!

... ప్రొద్దు వాటారుతోంది. ఎండ జారిపోతోంది సూర్యుడు మబ్బుల క్రింద ఎర్రటి మంటలు పెట్టుతూన్నాడు

సిన్మా డైరెకర్లు హడావుడి పడుతున్నారు కెమెరాను జీపులో ఎక్కించారు హేండ్ మెకులోంచి డైరెక్టరు అసిస్టెంట్‌లకు సూచనలిస్తోన్నాడు.

కూలీలందర్నీ సమీకరించి వాళ్ళు ఏం చెయ్యాలో చెప్పుతున్నారు ఆ గుంపులో నరిసిగాడూ నరసప్పా చెరొకవైపు అయిపోయారు.

ముఖ్య వేషధారులు ముందుకు వచ్చారు కాగడాలు వెలిగించి వాళ్ళ చేతులకిచ్చారు. కాగడాలు పట్టుకొని వాళ్లు విలన్ పాత్ర ధారులను తరుముతూవుంటే వాళ్ళ వెనకాల కూలీలు పరుగెత్తుకొని వచ్చే దృశ్యాన్ని షూట్ చేశారు

రెండో షాట్ కూడ రెడీ అయింది

గడ్డిమేట్ల చుట్టూ అందరూ లైనుగా నిలబడ్డారు

నరసప్పకూడా ఆ లైనులో నిలబడ్డాడు అతని దృష్టి అంతా ఎదురుగా వున్న వరిగడ్డి మీదే వుంది! తన మాలచ్చిం కళ్ళముందు మెదిలింది. మాలచ్చిం ఆ గడ్డిని చూచి ఆనందంగా 'అంబా' అని అరుస్తూ, తోకను పైకెత్తుకొని వుషారుగా రంకెలేస్తూ ఆ గడ్డిని ఆత్రంగా ఆశగా తింటున్నట్లు భావించుకుంటున్నాడు....

హేంప్ మైకులోంచి డైరెక్టరుగారి సూచనలు వినిపిస్తోన్నాయ్.... కెమెరా స్టార్టయింది.

కాగడాలు చేతబూనిన ముఖ్య వేషధారులు ఆ వరిగడ్డిమేట్టకు నిప్పంటించారు

వరిగడ్డి భగభగ మండుతోంది. పెద్ద పెద్ద మంటలు లేస్తోన్నాయ్.... ఆ మంటల్ని రెండు కెమెరాలు వివిధ కోణాల్లోంచి షూట్ చేస్తోన్నాయ్.

లైనులో నిలబడ్డ నరసప్ప ఆ మంటల్ని చూశాడు ఆ ఘోరాన్ని చూచి అతను విలవిల్లాడిపోయాడు.... బంగారంలాటి గడ్డి తన కళ్ళముందే కాలిపోతూంది. నోరులేని గొడ్ల నోటికాడ మేత నాశనమైపోతూంది

"ఈ నాయాళ్ళంతా డిట్టి బొమ్మల్లాగా వూరికే సోద్దెం సూత్తూ ఇట్టా నిలబడ్డారేంటి! మంటలారపటానికి వోరూ ముందుకు రారేంటి!' అనుకున్నాడు. ఆ రైతు హృదయం గిలగిల్లాడిపోయింది!

ఎర్రటి మంటలు ఆ గడ్డిమేట్లను చుట్టుముట్టుతూ వున్నాయ్... బుసలు కొట్టే విషనాగులాగా పైపైకి ప్రాకుతున్నాయ్.

నరసప్ప ఇక ఆగలేకపోయాడు శరం ఎక్కిన వాడిలాగా ముందుకు దూకాడు.

"ఓరి నర్సిగా రారా! బంగారం లాంటి గడ్డి కాలిపోతోంది! మీరూ రాండయ్యా ఆర్పుదాం!" అని కేకలు పెటుతూ ఆ మంటల్లోకి వురికాడు.

'కట్ కట్—కట్! ఎవడ్రా వాడు? వాడ్ని బయటికి లాగండిరా!'

అరుపులూ కేకలూ, గందరగోళం....

జనం గడ్డిమేట్లకేసి పరుగెత్తారు....

నరసప్ప మిన్నంటే ఆ మంటల్లో కల్సిపోయాడు....

"నరసప్పమావా! నీవొచ్చేయ్ మావా!" అంటూ నరిసిగాడు వెనకాల పరుగెత్తాడు.

'ఎవడో పిచ్చినాకొడుకు షాటంతా చెడగొట్టేశాడు!'

'స్కౌండ్రల్! డర్టీ బగ్గర్! కేచ్‌హిమ్ ఓర్ హిమ్ టు పీసెస్!'

తిట్లు—అరపులు—బూతులు....

నరిసిగాడు ఎలాగో నరసప్పను బయటికి లాక్కొచ్చాడు. అప్పటికే అతని వళ్ళంతా కాలిపోయింది.

నరసప్ప నరిసిగాడు భుజంమీద వరిగిపోయాడు.

అతడ్ని క్రింద పడుకోబెట్టి నరిసిగాడు వుపచారాలు చేస్తోన్నాడు....

వళ్ళంతా కాలిపోయి నరసప్ప చూస్తానికి వికారంగా భయంకరంగా వున్నాడు. బాధతో మూల్గుతూన్నాడు. మగత అతడ్ని ఆవరిస్తోంది. ఆ మగతలో, "....మా అమ్మ మాలచ్చిం ఏదిరా?....బంగారంలాంటి గడ్డి కాలిపోతోంది ...సూరమ్మా. నరిసిగా రండి! ఆర్పుదాం.... నీళ్ళు పొయ్యండి...." అంటూ కలవరిస్తోన్నాడు.

మళ్ళీ షూటింగ్ స్టార్టయింది. సిన్మావాళ్ళకు ఆ మంటలు కూడ అవసరమే!

కాని ఇలాంటి 'నరసప్పల' అవసరం ఎవరికీ లేదు - అయిదేళ్ళ కొకసారి తప్ప! ✻


ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు _ వగైరాలకు

విజయ షో రూమ్

ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట.... విజయవాడ-2.

